రాజ్‌బాబు సమర్పించు బాబ్ అండ్ బాబ్ క్రియేషన్స్
మనిషి రోడ్డున పడ్డాడు
కథ: రాజ్‌బాబు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: సి.వి. రమణ్‌జీ
నిర్మాత: శ్రీమతి లక్ష్మీ అమ్మాలు
సహనిర్మాతలు: జె.వి.యస్.ఆర్. శాస్త్రి - చిట్టిబాబు
అన్నపూర్ణ ఫిలింస్

తారాగణం

రాజబాబు

రావు గోపాలరావు

రంగనాథ్

విజయబాబు

నిర్మల

జయశుభ

కృష్ణకుమారి

రావి కొండలరావు

రాధాకుమారి

"మనిషి రోడ్డున పడ్డాడు"

కథా సంగ్రహము

❀

మనుషులు డబ్బు ఎందుకు సంపాయిస్తారు -

తాము సుఖంగా బతకడానికి, తమ కుటుంబాలను సుఖపెట్టడానికి-

ప్రపంచంలో అందరూ సుఖంగా బతకడానికి వీలున్నంత సంపాదించుకుంటున్నారా ? లేదు !

తమ పిల్లలుకూడా చదువుకుని - బాగా పైకి రావాలనే ఆలోచనలున్నా చదివించలేని పేదవాళ్లూ -

పదిమందికి చదువుచెప్పి - తన పిల్లలను పై చదువులు చదివించలేని మధ్యతరగతి ఉపాధ్యాయులూ -

అడిగినదానికంటే రెట్టింపు డబ్బు యిచ్చి - తమ పిల్లల భవిష్యత్తు బంగారంగా తీర్చిదిద్దుతున్నామనుకుని అపోహలో బతికే ధనికులూ -

ఇది అందరి కథ -

రోడ్డునపడ్డ మనుషుల కథ -

... పాటలు ...

పాట 1 రచన : గోపి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : కోటికి ఒకరే పుడతారూ - పుణ్యమూర్తులూ !
వారి కొరకె వస్తారూ - సూర్యచంద్రులూ !
పుణ్యమూర్తులూ - సూర్యచంద్రులూ ॥కోటికి॥

చరణం : నా స్వార్థం నాదేనని తలపోసేవాడూ
నలుగురికి భారమై కాటికి పోతాడూ
నా దేశం, నా మనిషి అని పోరాడేవాడూ
పోయినా. లోకాన మిగిలిపోతాడు ॥కోటికి॥

చరణం : కులమత భేధాలెందుకు మనిషిలో
కనిపించవు చివరకు ఏ పశువులో
బ్రతుకులోని తియదనం మమతలో
మనిషిలోని గొప్పదనం నడతలో ॥కోటికీ॥

చరణం : తలరాతలు నమ్ముకునే థైన్యం పోవాలి !
తన చేతలపై మనిషికి ధైర్యం రావాలి !
చీకటినే నిందించే నైజం విడవాలి !
పదుగురికీ దీపమై తానే వెలగాలి ! ॥కోటికి॥

పాట 2 రచన : కొసరాజు

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : లైఫే లాటరీ
వీకైతే బ్యాటరీ
బ్రతుకే తల్లక్రిందులవుతుందీ !
కారే మూలబడి పోతుంది ! ॥లైఫే॥

చరణం : క్యాడిలాకు కార్లెక్కే పెద్ద మనుషులు !
పై చూపులో వుండే బడా భాయిలు
వున్నదంత వూడిపోయి,
లాటరి కొడతారు !
తప్పకుండా కాలినడక కొచ్చేస్తారూ !
ఆ సీను అందరూ చూస్తారూ ॥లై పే॥

చరణం : ఎత్తుగ పెరిగానని ఎగిరిపడకురా
యిరుకు దారిలోన పడి పరిగెత్తకురా
వెనక ముందు చూడకుంటే,
ఎదురుదెబ్బ తగిలె నంటె,
దిమ్మతిరిగి పడతావురా - నాయనా
లాటరి కొడతావురా ! ॥లై ఫే॥

చరణం : తల్లి తండ్రి చూడకపోతే, పిల్లల పని లాటరీ
పిల్లలెదురు తిరిగితే తల్లిదండ్రుల పని లాటరీ
మంచితనం లేకుండా, మనుషుల్లో కలవకుండా
తిరుగువాళ్ళ పని ఎప్పుడు లాటరీ,
ఈ లోకమంత గమ్మత్తయిన లాటరీ

పాట 3

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఆనంద్

పల్లవి : దూరం - దూరం - దూరం - ఎంత దూరం
యింకెంత దూరం !
వేగం - వేగం - వేగం - ఎంతవేగం
యింకెంత వేగం !
వేగం చేరని దూరం - దూరం తెలియని వేగం
పరువంలోని వేగం - పరుగుల కందని దూరం ॥దూరం॥

చరణం : దూరం, దూరం అంటున్నావు
అంటే ఏమిటో తెలుసా నీకు ?
దూరం అంటే దగ్గర లేనిది
వేగం దానిని అందుకునేది !
ఉడుకు నెత్తురు వుడికిస్తుంది ఎక్కడికి ?
ఎక్కడికో ఎవరికి తెలయని అక్కడికి ॥దూరం॥

చరణం : అక్కడికైనా చేరుకునేది ఎప్పటికి ?
అక్కడున్నది లేదని తెలిసే చిట్టచివరికి !
ఏమీ లేదని తెలిసిన పిదప ఏమౌతాము ?
అరిగి పోతాము - అలిసి పోతాము - తిరిగిరాలేము ॥దూరం॥

పాట 4 రచన : గోపి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : అయ్యో ! మానవుడా ?
కళ్ళుండే గుడ్డివాడురా మనిషంటే
నడిపించే చెవిటి వాడురా దేవుడంటే ॥కళ్ళుండే॥

చరణం : కలలన్నీ నిజమవ్వాలని మనిషి కోరికా
కలలుగానే మిగిలిపోవడం సృష్టి వాడుకా
బ్రతుకనేది గమ్యం తెలియని రహదారీ
ప్రతివాడూ నడకే తెలియని బాటసారి ॥కళ్ళుండే॥

చరణం : మంచి చెడులు చూసే వాళ్ళే మనిషికి చుట్టాలూ
వేదించుకు తినేవాళ్ళు నీ పాలిటి దయ్యాలూ
నువ్వొస్తేనే చాలని లోకులందరూ తలవాలీ
నువు పోయావంటే నలుగురి కళ్ళు తడవాలీ ॥కళ్ళుండే॥

సాంకేతిక నిపుణులు

కథ — రాజబాబు
మాటలు — భమిడిపాటి
పాటలు — ఆచార్య ఆత్రేయ, కొసరాజు, గోపి
నేపథ్యగానం — పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఆనంద్
సంగీతం — శంకర్ - గణేష్
నృత్యం — తార
కళ — భాస్కరరాజు
స్టిల్స్ — మోహన్ జీ-జగన్ జీ
మేకప్ — కృష్ణ-రమేష్-నాయుడు
ప్రెస్ రిలేషన్స్ — ఇ. అర్జునరావు
కూర్పు — ఆత్మ
అసోసియేట్ ఎడిటర్: రవికుమార్
దుస్తులు — శాయి-బాబూరావు
సహ దర్శకుడు — కె. వి. రావు
సహకార దర్శకుడు: డిమిట్రావ్ B. Sc.

సహాయ దర్శకుడు: అనిల్ కుమార్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: ఆర్. మధుసూధన్
ఆపరేటివ్ కెమెరామెన్: సెల్వం - కృష్ణారెడ్డి
నిర్మాణ - నిర్వహణ: జి. వి. కృష్ణారావు
ప్రొడక్షన్ మేనేజర్ — బాబ్జీ, సీతారామరాజు
పబ్లిసిటీ — గంగాధర్, నరసింహారావు
ఆఫీస్ ఇన్ చార్జి — వై. ఎస్. ప్రసాద్ B. Com.
నిర్వహణ — అన్నారావు, సూర్యచంద్రరావు, శ్రీరాజ్, అప్పారావు
సహ నిర్మాతలు: డి.వి.ఎన్. శాస్త్రి, చిట్టిబాబు

స హా య కు లు

కూర్పు — మోహనరావు, సుబ్బయ్య
నృత్యం — లక్ష్మి, రవి
దుస్తులు — అప్పారావు, రాజు, సూరి
మేకప్ — సుబ్బారావు, నాగరాజు

స్టిల్స్ — శంకర్
ప్రొడక్షన్ — రాము, గోవిందు, హనుమంత్, కృష్ణ, సుధ
కళ — శ్రీహరిరావు, శివ

నిర్మాత:
శ్రీమతి లక్ష్మీఅమ్మలు

స్క్రీన్ ప్లే-దర్శకత్వం:
సి. వి. రమణ్ జీ

శ్రీ పద్మనాభ విజయవాడ-3



రాజ్‌బాబు సమర్పించు బాబ్ అండ్ బాబ్ రిక్రియేషన్స్

మనిషి రోడ్డున పడ్డాడు

కథ: రాజ్‌బాబు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: సి.వి. రమణ్‌జీ నిర్మాత: శ్రీమతి లక్ష్మీ అమ్ముల